పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- ఈవీఎం గోదాం తనిఖీ

ఈవీఎం నిల్వ గోదాంను తనిఖీ చేసి సంతకాలు చేస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7: జిల్లా కేంద్రంలోని ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లను నిల్వ ఉంచిన గోదాంను శుక్రవారం కలెక్టర్ బదావత్ సంతోష్ తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతినెలా ఈవీఎం గోదాంను తనిఖీ చేయాల్సిన నిబంధన ఉన్నదని, ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల అమలును ఖచ్చితంగా పాటిస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత గల అంశమని, అందుకే ప్రతినెలా నిర్దేశిత సమయంలో వీటి భద్రతను పరిశీలించేందుకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈవీఎంల నిల్వ పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల కార్యకలాపాలు, సీలింగ్(ముద్ర) వివరాలు, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించే చర్యలపై ఆయన సమీక్షించారు. ఇప్పటి వరకు ఈవీఎం భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలను పరిశీలించి పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ తబిత, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

కొల్లాపూర్, ఫిబ్రవరి 7 : విద్యార్థులు పరీక్షల కోసం నేర్చుకున్న విషయాలను సరైన విధంగా రాయలేకపోవడం ప్రధాన సమస్యగా మారిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రేరణ సదస్సును రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితంలో ప్రతిఒక్కరికి అపజయం ఉంటుందని దీంతో కృంగిపోవద్దని తిరిగి కష్టపడి విజయం సాధించాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు.డీఈవో రమేశ్‌కుమార్, డీఐవో వెంకటరమణ, ఆర్డీవో భన్సిలాల్, తాసీల్దార్ విష్ణువర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు కృషి చేయాలి

బల్మూరులో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న తారాసింగ్

బల్మూరు, ఫిబ్రవరి 7: నులిపురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్ అన్నారు. ఈనెల 10న నూలిపురుగుల జాతీయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం బల్మూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. డాక్టరులు కల్పన, రాజేశ్, సిబ్బంది శ్రీనివాసులు, విజయ్‌కుమార్, వెంకటమ్మ, ఉమా పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

బిజినేపల్లి, ఫిబ్రవరి 7 : ఈనెల 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే నులిపురుగుల నివారణను విజయవంతం చేయాలని డాక్టర్ శివకుమార్ కోరారు. బిజినేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలకు సమావేశం నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి 19సంవత్సరాల వయస్సుగల వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నారాయణస్వామి, రఘునందన్‌శర్మ, రమేష్‌కుమార్, రాజేశ్ తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ఇంటి నమూనాకు మార్కింగ్ వేస్తున్న అధికారులు

చారకొండ, ఫిబ్రవరి 7: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నమూనకు తాసిల్దార్ సునిత, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్‌తో కలిసి హౌసింగ్ డీఈ ఆనంద్‌రెడ్డి మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడులతూ ప్రభుత్వం ప్రవేశ పేడుతున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి గణేష్, నాయకులు మహేందర్, అంజయ్య, శంకర్‌గౌడ్, శివగౌడ్, గోరెటి శివ, రవి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి07: రోడ్డు ప్రమాదాల నివారణకు మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతానియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ రమ్య, సభ్యులు డాక్టర్ శరత్, సందీప్, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి జయంతి

నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 7 : జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద రమాబాయి అంబేద్కర్ 127వ జయంతిని బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి పృథ్వీరాజ్, అధ్యక్షుడు బోనాసి రాంచందర్ మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని దేశ ప్రజలే తన కుటుంబంగా భావించి అసమాన త్యాగం చేసిన మహా తల్లి రమాబాయి అని కొనియాడారు. సొంత బిడ్డలను కోల్పోతున్నా అంబేద్కర్ లక్ష్యానికి పూర్తి తోడ్పాటును అందించిన యోధురాలు అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు కల్యాణ్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు జయశంకర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నాగేశ్, కోశాధికారి భాస్కర్, బాలనాగులు, శ్రీహర్ష, నాగరాజు, శేఖర్, ఈశ్వర్, భోజనం నాయకుడు, మ్యాతరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

కొల్లాపూర్‌రూరల్, ఫిబ్రవరి 7 : కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ పీజీ కళాశాల బాలుర హాస్టల్, ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల హాస్టల్‌లో రమాబాయి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు శేఖర్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ తాను ఒకపూట తిని మరోక పూట పస్తులు ఉండి డబ్బులు కూడ బెట్టి అంబేద్కర్ చదువుల కోసం ఖర్చు పెట్టి భర్త ఉన్నత చదువులు చదువుకోవాడానికి విశిష్ట కృషి చేసిన మహా ఇల్లాలు రమాబాయి అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు దాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న యువకులు

లింగాల, ఫిబ్రవరి 7: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివావిహాల నిర్మూలనపై అవగాహన కల్పించి వారు మాట్లాడారు.. 18 ఏళ్లు నిండిన బాలికలకు, 21 సంవత్సరాలు నిండిన బాలురకు పెళ్లిళ్లు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. గ్రామాల్లో ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే యువకులు వెంటనే పంచాయతీ కార్యాలయంలో గాని పోలీస్ స్టేషన్‌లో లేదా 100కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు.

బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో- ఆర్డినేటర్ శ్రీనివాసులు, వెంకటయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PM సూర్యఘర్
★ 78000/- రూ॥ల సబ్సిడీ, 360 యూనిట్లు నెలకు ఫ్రీ, SBI లోన్ సౌకర్యం కలదు. మిగతా వివరాలకు సం॥ప్ర॥ NEW PLANER POWER SOLUSIONS, Newtown, Mahabubnagar. Cell:8686166354, 7842520780.
NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సర్వే అధికారులకు వినతి

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దోమలపెంట, ఫిబ్రవరి 7 : అమ్రాబాద్ మండలం దోమలపెంటలో ఇరిగేషన్ క్వాటర్స్, ఖాళీ స్థాలాలపై సర్వే చేయడానికి వచ్చిన పశువైద్య, పశుపోషణ జిల్లా అధికారి డాక్టర్ రమేశ్, కమిటీ సభ్యులకు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం డ్యాం నిర్మాణ సమయంలో వివిధ ప్రాంతాల నుంచి కూలీ పనుల కోసం ప్రజలు దోమలపెంట గ్రామానికి వచ్చారు. అప్పటి నుంచి ఇక్కడే కూలి పనులు చేస్తూ గుడిసెలో నివాసం ఉంటూ జీవిస్తూ ఇరిగేషన్ శాఖ వారు వదిలేసిన క్వాటర్స్, ఖాళీ స్థలాల్లో నివాసం ఉంటున్న పేద ప్రజల పరిస్థితి చూసి, వారు నివాసం ఉంటున్న గృహలను వారికే కేటాయించాలని సర్వే కమిటీ సభ్యులను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు శేఖర్, మాజీ ఎంపీటీసీ తిమ్మన, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

సెలవురోజుగా ప్రకటించాలి

లింగాల, ఫిబ్రవరి 7 : బంజారుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రోజును సెలవు దినంగా ప్రకటించాలని బంజార సేవా సంఘం అధ్యక్షుడు సుక్యినాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీనునాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను శుక్రవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంజార జాతిని చైతన్య పరిచి వారి జీవన మనుగడకు ఎనలేని కృషి చేసిన మహనీయుడన్నారు. ఈ నెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

నిందితుడి రిమాండ్

తాడూరు, ఫిబ్రవరి 7 : మండలంలోని పాపగల్‌కు చెందిన జంగిరెడ్డికి చెందిన రెండు గేదెలు గురువారం చోరీకి గురయ్యాయి. జంగిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. శుక్రవారం చోరీకి గురైన రెండు గేదెలు మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామ సమీపంలో జంగిరెడ్డి వద్దే గేదెల కాపరిగా పనిచేసే మల్లయ్య చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. గేదెలను జంగిరెడ్డికి అప్పగించి కేసు నమోదు చేసి మల్లయ్యను కోర్టులో హాజరు పర్చి రిమాండ్ విధించినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు.

జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షుడిగా రాములు

బల్మూరు, ఫిబ్రవరి 7 : నాగర్‌కర్నూల్ జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షుడుగా మండలంలోని కొండనాగుల వార్డెన్ రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లమల ప్రాంత ఏజెన్సీ గ్రామం గిరిజన ప్రభుత్వ వసతిగృహం వార్డెన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికపై హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలకేంద్రమైన బల్మూరు బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ కుర్వమ్మ ఎన్నికయ్యారు. వారికి మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఏపీఎంగా బాలస్వామి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 7 : తిమ్మాజిపేట సెర్ప్ ఏపీఎంగా బాలస్వామి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదీల్లో భాగంగా ఇక్కడ పదేండ్లు పనిచేసిన శ్రీహరి లింగాల మండలానికి బదిలీ కాగా, ఆయన స్థానంలో బాలస్వామి వచ్చారు.

ఎస్సీ హాస్టల్ తనిఖీ

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను శుక్రవారం ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. వంట సామగ్రిని పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడంతో పాటు తీసుకోవాల్సి జాగ్రత్తలను సిబ్బందికి సూచించారు.

రుణమాఫీ అందరికీ వర్తించదా?

వంగూరు, ఫిబ్రవరి 7 : కేవలం కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకొన్నట్లు బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మాఫీ కాని రైతులు చాలా మంది ఉన్నారని, వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. అందరికీ మాఫీ చేశామని గొప్పలు చెప్పుకోవడం మాని పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఆర్డీఓకు వినతిని అందిస్తున్న సీపీఎం నాయకులు

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా ఇళ్లను కోల్పోయిన నిర్వాసితులను వెంటనే ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని సీపీఎం నాయకులు కోరారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఎం నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని జీవిస్తున్న వారి ఇళ్లను నోటీసు లేకుండా ఇళ్లను కూల్చడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇళ్లు కోల్పోయిన వారికి 150 గజాల స్థలంలో నిర్మించి ఇవ్వాలని, నష్ట పరిహారం ప్రభుత్వం నుంచి వెంటనే ఇప్పించాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. నాయకులు ఏపీ మల్లయ్య, ఆంజనేయులు, కిశోర్, చెన్నయ్య, జగన్, నిర్వాసితులు కిరణ్, రాజు, కవిత, లింగమయ్య, లలాలమ్మ, శివాని ఉన్నారు.

బాధితులను ఆదుకోవాలి

చారకొండ, ఫిబ్రవరి 7: జాతీయ రోడ్డు విస్తరణలో భాగంగా చారకొండ-మర్రిపల్లి వరకు బైపాస్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఇళ్లు కూల్చివేడయంతో పేదలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపకుండా కూల్చి వేయడం దారుణం అన్నారు. బాధితులకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు నిర్మించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 7: అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, బాధితులకు కల్యాణలక్ష్మి, షాదీముభారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

బల్మూరు, ఫిబ్రవరి 7 : గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ బాధ్యతగా సహకరించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండనాగులలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో రూ.2 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, అరుణ నర్సింహారావు, పద్మ తదితరులు పల్గొన్నారు.

కలెక్టర్‌కు నివేదిక అందజేస్తాం

మాట్లాడుతున్న సర్వే అధికారి రమేశ్

దోమలపెంట, ఫిబ్రవరి 7 : కలెక్టర్ సంతోష్ ఆదేశాల మేరకు పశువైద్య, పశుపోషణ జిల్లా అధికారి డాక్టర్ జీవీ రమేశ్ నేతృత్వంలో అమ్రాబాద్ మండలం దోమలపెంట, ఈగలపెంట గ్రామాల్లో శుక్రవారం ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి అక్రమంగా నిర్మాణాలు, ఇరిగేషన్ క్వాటర్స్‌లో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. ప్రస్తుతం గ్రామంలో కొంత వరకు మాత్రమే సర్వే చేశామని, మరో రెండు, మూడు సార్లు గ్రామానికి వచ్చి సర్వే చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్వే కమిటీ సభ్యులు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ యాదగిరి, తాసీల్దార్ శైలేంద్ర కుమార్, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటయ్య, ఎంపీవో నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సూర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ తవ్వకాలను నిలిపి వేయాలి

మైనింగ్ గుట్టను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

బల్మూరు, ఫిబ్రవరి 7: మైలారం గ్రామంలో మైనింగ్ తవ్వకాలను నిలిపి వేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు బాలనర్సింహ అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. ఉమ్మడి జీపీ అనాటి పాలకులు, అనంతవరం జీపీ ఉన్నప్పుడు తప్పుడు సంతకాలతో తీర్మానం చేయడంతో ఈ మైలారం గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మైనింగ్ పనులకు తప్పుడు తీర్మానాలతో నాటి జీపీ పాలకులు మైలారం గ్రామానికి పూనదులు లేకుండా చేశారని విమర్శించారు. అనంతరం గ్రామస్తులతో అనంతవరం గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామంలో మొత్తం 2,500 ముగజీవాలు ఉంటాయన్నారు. గుట్టపైకి వెళ్లాకుండ మైనింగ్ సిబ్బంది అడ్డుకుంటున్నట్లు తెలిపారు. ఇండ్లకు, ప్రజలకు మైనింగ్ పనులతో ఇబ్బందులు వస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు కేశవులు, వెంకటయ్య, నర్సింహ, గోపాల్, తిరుమల, శ్రీనివాసులు, పరశురాములు, శివశంకర్, ప్రేమ్, నరేందర్, దేవస్వామి, శేఖర్, పర్వతాలు, బక్కమ్మ, అనిల్, శివ, లింగయ్య, శివకృష్ణ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, ఫిబ్రవరి 7: కొల్లాపూర్ పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో కొల్లాపూర్, వీపనగండ్ల, కోడేరు, పెంట్లవెల్లి మండలాలకు చెందిన 250 మంది లబ్ధిదారులకు శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో భన్సిలాల్, ఆయా మండలాల తాసీల్దారులు ఉన్నారు.

మందుబాబులకు అడ్డాగా డంపింగ్ యార్డ్

ఉమ్మాపూర్ డంపింగ్‌యార్డులో తాగి పడేసిన మద్యం బాటిళ్లు

వంగూరు, ఫిబ్రవరి 7 : బీఆర్ఎస్ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామ పంచాయితీలో డంపింగ్ యార్డును నిర్మించింది. వాటిలో పొడి, తడి చెత్త విడిగా ఉంచేందుకు బ్లాక్‌లను ఏర్పాటు చేశారు. సుమారు రూ.2లక్షలు పైగా నిధులతో డంపింగ్ యార్డులను నిర్మించగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో మందుబాబులకు అడ్డాగా మారాయి. మండలంలోని ఉమ్మాపూర్ గ్రామ పంచాయితీలో నిర్మించిన డంపింగ్‌యార్డులో ప్రతి రోజూ రాత్రి వేళలో మందుబాబులు మద్యం తాగి జల్సా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పంచాయితీ అధికారులు గానీ సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపింగ్ యార్డును ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఢిల్లీ ధర్నాకు తరలిన నాయకులు

ఢిల్లీ బయల్దేరిన ఎన్‌పీఆర్‌డీ నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 7 : జిల్లాలోని ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం ప్రతినిధులు ఫిబ్రవరి 10న ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే ధర్నాకు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలీశ్వర్ మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం రూ.5వేల కనీస పెన్షన్, ఉపాధి హామీ పథకంలో 200రోజుల పని, అంత్యోదయ అన్న యోజన కార్డులు వంటివి వర్తింపజేయాలని కోరారు. 2016 వికలాంగుల రక్షణ చట్టం సవరణలు ఉపసంహరించుకోవాలని, పరికరాలపై జీఎస్టీ పన్ను ఎత్తివేయాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుర్మయ్య, లింగంగౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

గుడ్లనర్వ బీసీ కమిటీ ఎన్నిక

బిజినేపల్లి, ఫిబ్రవరి 7 : మండలంలోని గుడ్లనర్వలో శుక్రవారం బీసీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాశన్న, ఉపాధ్యక్షులుగా లక్ష్మయ్య, నాగరాజు, శివుడు, రవిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాల్‌లక్ష్మయ్య, కోశాధికారిగా బీమ్‌సాగర్, కార్యదర్శులుగా శ్రీనివాసులు, కృష్ణయ్య, రవి, నర్సింహా, గౌరవ సలహదారులు తిరుపతయ్య, పర్వతాలు, జంగయ్య, కృష్ణయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కురుమూర్తి, వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజేందర్‌గౌడ్, రమణగౌడ్ తదితరులు ఉన్నారు.

ఆన్‌లైన్‌లో ఫార్మసిస్టుల మెరిట్ జాబితా

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7: ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, నేషనల్ హెల్త్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గతేడాది 21న జిల్లాలో హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఫార్మసిస్టుకు సంబంధించిన ప్రైమరీ జాబితను వెబ్‌సైట్‌లో పొందు పరచినట్లు జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి తెలిపారు. జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే ఈనెల 8వ తేదీన నాగర్‌కర్నూల్‌లోని ఐడీవోసీలోగల వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం రూం నెంబర్ ఎస్-26లో అందించాలని కోరారు.

వక్ఫ్ దుకాణాల అద్దె పెంచాలి

వినతిపత్రం అందిస్తున్న అద్దె దుకాణాదారులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 7 : జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్ దుకాణాలకు ఏడాదికి 11శాతం చొప్పున అద్దె పెంచాలని అద్దెదారులు, టెనెంట్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వక్ఫ్ కార్యాలయ ఉద్యోగి షేక్ ఫరీద్ అహ్మద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కమిటీ వారు ఒకేసారి మూడేళ్లకు సంబంధించి 33శాతం అద్దె పెంచడానికి నిర్ణయించడం వల్ల మాపై అదనపు భారం పడుతుందని అన్నారు. రెండేండ్లకు సంబంధించిన డబ్బులు ఒకే ఏడాదిలో చెల్లించడం భారంగా మారిందని, వక్ఫ్ నిబంధనల ప్రకారం 11శాతం పెంచాలని కోరారు. మున్సిపల్ టాక్స్ మెయింటెనెన్స్ ఖర్చు సైతం దుకాణాల అద్దెదారులే భరిస్తున్నారని పేర్కొన్నారు. మూడేళ్లకు కాకుండా ప్రతి ఏడాది బేసిక్ అద్దెపై 11శాతం పెంచాలని కోరారు. కార్యక్రమంలో అబ్దుల్లాఖాన్, షేక్ వాజిద్, మహ్మద్ అలీమ్, ముస్తాక్ అహ్మద్, మహ్మద్ కరీం, ఆదిల్, సయ్యద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్‌శాఖకు ఆదాయం

వాహనాల వేలం పాట నిర్వహిస్తున్న ఎక్సైజ్ సీఐ

కల్వకుర్తి, ఫిబ్రవరి 7: ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం వేశారు. మొత్తం 26 వాహనాలకు నిర్వహించిన వేలంలో రూ.10, 94, 450 ఆదాయం వచ్చింది. వచ్చిన ఆదాయాన్ని రాష్ట్ర ఖజానాలో జమచేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి ఆధ్వర్యంలో వాహనాల వేలం పాట నిర్వహించినట్లు సీఐ చెప్పారు. ఎస్ఐ వివేక్, సిబ్బంది సిరాజ్, రఘు, దుద్యా, మహేశ్, నార్యా, పరమేష్ పాల్గొన్నారు.

కోడిపందేలు ఆడుతున్న నలుగురి అరెస్ట్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7 : తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామ బుగ్గస్వామి ఆలయ సమీపంలో కోడిపందేలు ఆడుతున్న నలుగురు వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. కోడిపందేలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి పెద్దపల్లికి చెందిన బాలస్వామి, భాస్కర్, సలేశ్వరం, రామకృష్ణను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి నుంచి రెండు కోళ్లు, రూ.3వేల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మండలంలోని పంటల పరిశీలన

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 7 : మండలంలోని మొలచింతలపల్లి, ముక్కిడిగుండం గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న, వేరుశనగ, పంటలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి చిన్న హుస్సేన్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో ప్రస్తుత పరిస్థితుల్లో ధాతులోపాలు ఎక్కువగా ఉన్నాయని తగిన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏఈవో మోహన్‌కుమార్, రైతులు దశరథం, బోగ్యానాయక్, భాష, నాన్, లక్ష్మి పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి